
ఈవారం కథ



# తనవరకు వస్తే

◆ ఇసుకపట్ల ఇజ్రాయెల్ ◆

స్వరాజ్ మెడికల్ రిప్రజెంటేటివ్ గా పనిచేస్తున్నాడు. అతడు తన వూళ్ళో నెలలో వారం రోజులే ఉండేది. మిగతారోజులన్నీ కేంప్ అంటూ ఊళ్ళుపట్టుకుని తిరగడంతోనే సరిపోతుంది.

స్వరాజ్ ఎప్పుడు రాజమండ్రి కేంప్ కి వెళ్ళినా 'హోటల్ మానస'లో దిగటం పరిపాటు. మానసలో దిగిన వెంటనే నవ్వుతూ పలుకరించే నరహరి అంటే అతడికి వల్లమాలిన ఇష్టం. దానికి కారణం—

"అయ్యగారూ బాగున్నారా? అప్పుడే వచ్చేశారు. కేంప్ ఎన్ని రోజులేమిటి? ఉన్న నాలుగు రోజులు మామూలేకదా! ఈ మధ్య కొత్త పిట్టొకటి వచ్చింది. ఇంకా ఎవ్వరూ బోణీ చెయ్యలేదు. తమరే బోణీ చెయ్యాలి. పిట్టంటే పిట్టకాదు. మంచిరంగులో మిస మిసలాడుతూ దోర జాం పండులా ఉంటుంది. పదహారేళ్ళ పరువంలో పిట, పిటమంటూ ఉంది. సన్నాయి లాంటి సన్నటి నడుం, మీనాలాంటి కళ్ళు, మల్లెపువ్వుల్లాంటి పళ్ళు, యాపిల్ పండు లాంటి ఒళ్ళు, పనసతొనల్లాంటి పెదవులు... ఇక నేను వర్ణించలేనండి బాబు. ఒక్క ముక్కలో చెప్పాలంటే ముందునుండి చూస్తే మేనకలా, వెనుక నుండి చూస్తే ఊర్వశిలా కనిపిస్తుంది. అయినా తమరు చూస్తారుగా. తినబోతు రుచి ఎందుకు?" అంటూ తియ్యని తేనెలాంటి కబుర్లు చెప్పడంవల్ల.

నరహరి మాటలకు నవ్వుకుని, "ఒ.కె. నరహరి! రాత్రి పదిగంటలు దాటిన తరువాత రూమ్ కు తీసుకురా. రేటు ఎంతైనా ఫర్వాలేదు. ఇదిగో నీ మామూలు..." అంటూ కొంత సొమ్మును అతడి కివ్వడం స్వరాజ్ కు అలవాటే.

అవి స్వరాజ్ ఉద్యోగంలో క్రొత్తగా చేరిన రోజులు. మొట్ట మొదటిగా రాజమండ్రి కేంప్ కి వెళ్ళమని తమ కంపెనీ వాళ్ళు ఆర్డర్ జారీ చేశారు. ఆ రోజే స్వరాజ్ రాజమండ్రి కేంప్ కి బయలుదేరాడు.

బస్ స్టాండ్ లో బస్ దిగిన వెంటనే బెల్లం చుట్టూ మూగిన ఈగల్లా, శవం చుట్టు చేరిన రాబందుల్లా రిక్షా వాళ్ళు స్వరాజ్ చుట్టూ మూగేరు. "రిక్షా కావాలాసార్!" అంటూ.

"నాకు కావలసింది ఒకే రిక్షా. మీరింతమంది అడిగితే ఎలా?" అంటూ మొహం మీద పట్టిన శ్వేత బిందువుల్ని తుడుచుకుంటూ అన్నాడు స్వరాజ్ విరాకుగా.

"మీరందరూ అవతలికి పొండెహే! అయ్యగారిని నేనే ముందడిగాను. "రిక్షా ఎక్కండి అయ్యగారు ఎక్కడకు తీసుకుని వెళ్ళమంటారు?" అంటూ ఓ మోటుతేలిన రిక్షావాడి మాటలకు తక్కిన రిక్షా వాళ్ళంతా వెనక్కి తగ్గేరు.

"రాజమండ్రిలో ఏ లాడ్జి బావుంటుంది?" రిక్షాలో బ్రీఫ్ కేస్, మెడికల్ బ్యాగ్ పెడుతూ అడిగాడు స్వరాజ్.

"హోటల్ మానస" బాగుంటుంది సార్. ఎక్కడ నుండి ఎవరొచ్చినా అందులోనే దిగుతూ వుంటారు. సినిమా యాక్టర్లు మొదలుకుని చింతపండు వ్యాపారులవరకు. సరిగ్గా సెంటర్ లో కూడా వుంటుంది. ఇటు రైల్వే స్టేషన్ కు, అటు బస్ స్టాండ్ కు కూడా బాగా దగ్గర సార్..." చెప్పాడు రిక్షావాడు.

"అయితే అక్కడికే పోనియ్యి!" అంటూ రిక్షా ఎక్కేడు స్వరాజ్.

కొద్దిసేపటికి రిక్షా హోటల్ మానస దగ్గర ఆగింది. రిక్షావాడికి డబ్బులిచ్చి పంపేశాడు స్వరాజ్.

"నమస్తే సార్! రూమ్ కావాలా?" అంటు

రాత్రి పది గంటలు దాటిన తరువాత రూమ్ కు తీసుకురా. రేటు ఎంతైనా ఫర్వాలేదు.

## ఈవారం కథ



అడిగాడు ఓ వ్యక్తి స్వరాజ్‌ని చూసి.

"అవును!" అంటూ తలూపేడు స్వరాజ్

"అయితే రండి!" అంటూ ఓ చేతిలో బ్రీఫ్ కేస్ మరో చేతిలో మెడికల్ బ్యాగ్‌ను పట్టుకుని రిసెప్షన్ దగ్గరకు తీసుకుని వెళ్ళాడు ఆ వ్యక్తి.

స్వరాజ్ చెప్పిన వివరాలన్ని నోట్ బుక్‌లో రాసుకోగానే, రూమ్ నెంబర్ సెవెన్ ఇదిగో తాళపు చేతులు తీసుకోండి" అంటూ స్వరాజ్‌కి తాళపు చేతులిచ్చి, "నరహరి! అయ్యగార్కి రూమ్ చూపించు..." అంటూ చెప్పాడు రిసెప్షనిస్టు.

"నడవండి సార్! అయితే మీరు పెద్ద ఉద్యోగస్తులేనన్నమాట. మీకు మంచి, మంచి ఏర్పాట్లే చెయ్యాలి. నా గురించి చెప్పుతాను వినండి. నా పేరు నరహరి. ఈ హోటల్‌లో దిగే వాళ్ళ మంచి, చెడ్డలు అంటే మందు, పొందు లాంటివి సప్లై చెయ్యడం నా వృత్తిసార్. మీకు ఏది అవసరం వచ్చినా "నరహరి!" అంటే చాలు. హనుమంతుడిలా మీ ముందుకు వచ్చి వాలతాను. అదిగో కనిపిస్తుంది చూడండి. బొగడి చెట్టు, అదే నేనుండే స్థలం. ఇదిగో ఇదేనండి. మీరుండే రూమ్. లక్కీ సెవన్. మీకంతా లక్కీయే. ఈరోజుకి మీరు పూర్తిగా రెస్ట్ తీసుకోండి. ఇక వస్తానండి. నా మామూలు ఓ టెన్ రుపీస్ ఇటు పడేయ్యండి..." అంటూ బ్రీఫ్ కేస్, మెడికల్ బ్యాగ్ రూమ్‌లో పెట్టి, చెయ్యి చాపేడు నరహరి.

స్వరాజ్‌కు పదిరూపాయలు ఇవ్వక తప్పింది కాదు.

"నమస్తే, ఇక వస్తాసార్!" అంటూ వెళ్ళిపోయాడు నరహరి. స్వరాజ్ ఇచ్చిన పది రూపాయ లనోటను అందుకుంటూ.

"ఎవడో దొంగ వెధవలా కనిపిస్తున్నాడు. ఇలాంటి వాళ్ళను అసలే నమ్మకూడదు. చాలా డేంజరస్ ఫెలోస్..." అనుకుంటూ నరహరి వెళ్ళుతున్న వైపే చూస్తూ ఉండిపోయాడు స్వరాజ్ కొద్దిసేపు.

మరుసటి రోజు ఉదయమే లేచి స్వరాజ్ రాజమండ్రికి ఇంచుమించు ఇరవై మైళ్ళ దూరంలో ఉన్న కోరుకొండ, కోటి కేశవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్ళి, తమ కంపెనీ మందుల సెంపుల్స్ చూపించి,వాటిని గురించి వివరంగా చెప్పి, మరల ఆ సాయంకాలానికే రాజమండ్రి వేరుకున్నాడు స్వరాజ్.

సాయంకాలం ఆరుకావస్తుంది. బోరుగా ఉంది స్వరాజ్‌కి. కాలక్షేపానికి సినిమాకో వెళ్ళితే బాగుండేలా వుంది. కాని ఏ సినిమాహాలుఎక్కడుందో అతడికి తెలియదు. కనీసం మెయిన్ రోడ్డు తెలిసినా బాగుండేది. సరదాగా తిరిగేవాడు..." అనుకుంటున్న స్వరాజ్‌కి చప్పున నరహరి జ్ఞాపకం వచ్చాడు.

రూమ్‌నుండి బయటకు వచ్చి, బొగడి చెట్టువైపు చూశాడు. నరహరి సిగరెట్టు కాలుస్తూ, ఎవరితోనో బాతాఖానీ కొట్టడం కనిపించింది.

"నరహరి! ఒకసారి ఇలా వస్తావా?" పిలిచాడు స్వరాజ్.

"ఒకసారేమిటిసార్! వందసార్లు పిలిచినా వస్తాను. అసలు మీ పిలుపు గురించే ఎదురుచూస్తున్నాను ఏమిటి పని?" అంటూ వివరికంటూ కాల్చిన సిగ



## ఈవారం కథ

# 'శ్రీదేవి' ప్రక్కన 'కిషన్'

'గుల్షన్ కుమార్ తమ్ముడు 'కిషన్‌కుమార్' నటించిన చిత్రం 'ఆజా మెరీ జాన్' పరమ చెత్తగా తయ్యారవ్వటంవలన దానిని మూలపడెయ్యాల్సిన పరిస్థితి ఏర్పడింది. తన కెరియర్‌ని ఎలాగైనా అభివృద్ధి చేసుకోవాలన్న పంతంతో కిషన్ శ్రీదేవిని తన ప్రక్కన నటించమని అడిగాడట. అందుకు ఆమె ఒప్పుకొని, కాల్షీట్లు 96లో ఇస్తానని ప్రస్తుతం తను తీసుకొంటున్న సొమ్ముకు మూడు రెట్లు చెల్లించమని అడిగిందట. అందుకు అతగాడు రడీ అన్నాడట. ఎప్పటికయినా సరే ఆమె ప్రక్కన ఒక్కసారి నటిస్తే తను హీరో అయినట్లే కదా!

రెట్టు పీకనుపడేసి స్వరాజ్ దగ్గరకు వచ్చాడు నరహరి.

"ఏమీ లేదు. వూరకనే పిలిచాను. సినిమాకు వెళదామనుకుంటున్నాను. ఇక్కడకు దగ్గరగా ఏమైనా సినిమా హాల్స్ ఉన్నాయా?" అడిగాడు స్వరాజ్ టైమ్ చూసుకుంటూ.

"ఉన్నాయి సార్! అన్నీ పరమ బోర్ సినిమాలే. ఆ సినిమాలు చూచి బాధపడేకంటే ఎండ్రిన్ తాగి చావడం మేలు" చెప్పాడు నరహరి.

"అయితే నీకిప్పుడేమైనా పనుందా? ఏ పని లేకపోతే నా కూడ రాకూడదూ... అలా మెయిన్ రోడ్డు చూపించుదువుగాని. సరదాగా తిరిగిరావచ్చు. చల్లగాలి కూడ తగులుతుంది. రూమ్‌లో ఒక్కటే ఉక్కబోత..." చెప్పాడు స్వరాజ్. మొహం మీద పట్టిన చిరుచెమటను తుడుచుకుంటూ.

"నాకు పనేమీ లేదు. ఇక్కడకు కనిపిస్తుంది చూశారూ! రైల్వే ఓవర్ బ్రిడ్జి. అది దాటితే మెయిన్ రోడ్డు. రండి, మెయిన్ రోడ్డంతా చూపిస్తాను. చల్లగాలితోపాటు పిల్లగాలి కూడ తగులుతుంది" నవ్వుతూ అన్నాడు నరహరి.

"వీడు అసాధ్యుడిలా ఉన్నాడు. వీడిదగ్గర జాగ్రత్తగా వ్యవహరించాలి. లేకపోతే ముప్పు కలిగేలా ఉంది..." అనుకుంటూ రూమ్‌కి తాళం పెడుతూ 'నడు,నరహరి!"అన్నాడు స్వరాజ్.

ఇద్దరూ రైల్వే ఓవర్ బ్రిడ్జి దాటేరు.

"ఇదేనండి, మెయిన్‌రోడ్డు. ఇది సూపర్ బజార్. అది గోదావరి స్టేషన్. కనిపించేదే అజంతా హోటల్. మందుకొట్టి అందులో చికెన్ జాయింట్ గాని తిన్నారంటే మీ జన్మ తరించినట్టే. రాజమండ్రిలో మంచి ఫేమస్ హోటల్" చెప్పాడు నరహరి.

"అలాగా!"ముక్తసరిగా జవాబు చెప్పి టైమ్ చూసుకున్నాడుస్వరాజ్. ఎనిమిది కావస్తుంది.

"ఇక వెనక్కి పోదాం నరహరి! అసలే ఈరోజు డల్‌గా వుంది. కేంప్ తిరిగి వచ్చాను. ఒళ్ళంతా నొప్పిగా ఉంది. భోజనం చేసి రెస్ట్ తీసుకోవాలి .." చెప్పాడు స్వరాజ్ వెనుతిరుగుతూ.

"ఒళ్ళు నొప్పులు వుంటే రెస్ట్ తీసుకుంటే పోదు సార్! హాఫ్ బాటిల్ విస్కీకొట్టి, అజంతాలో భోజనంచేసి..." అంటూ ఇంకా ఏదో చెప్పబోతున్న నరహరి మాటలకు మధ్యలోనే బ్రేక్ వేశాడు స్వరాజ్.

"చూడు నరహరి! నేను వచ్చిన దగ్గరనుండి నిన్ను గమనిస్తున్నాను. నీ మాటలనుబట్టి ఎలా అర్థం చేసుకోవాలో తెలియడంలేదు" విరాకుపడుతూ అన్నాడు స్వరాజ్.

"ముందు నా మాటలు ఎవరికి అర్థం కావండి. తరువాత తెలుస్తుంది. ముందు నా మాటలు త్వరగా మ్రింగుడు పడక మందులా చేదుగా ఉంటాయి. ఈ రాత్రికి..." అంటూ నసిగేడు నరహరి.

"ఈరాత్రికి?" అర్థంకాక, ఆశ్చర్యపోతూ అడిగాడు స్వరాజ్ నరహరిని.

"తోడు కావాలా సార్! ఫ్రెష్ కోయిన్. సంపెంగ పువ్వులాంటి పరువుంతో రెపరెపలాడుతూ వుంది. రేటు తక్కువే. ఈ రాత్రంతా మీ స్వంతమే మీ ఒళ్ళు నొప్పులు పోవడానికి ఒళ్ళుపడుతుంది. కాళ్ళు నొప్పులుగా ఉంటే కాళ్ళుపడుతుంది. ఒక్క ముక్కలో చెప్పాలంటే మీకు ఏది నొప్పిగా ఉంటే అదే పడుతుంది. కట్టుకున్న పెళ్ళం కూడ చెయ్యదు సార్, ఆ చాకిరి..." చెప్పుకుపోతున్నాడు నరహరి.

"నరహరి అమ్మాయిలను తార్చే బ్రోకరన్న మాట. ఓ మైగాడ్! ఇప్పుడెలా నరహరిని వదిలించుకోవడం. మెల్లగా చెప్పితే వినిపించుకునే రకంలా కనిపించడంలేదు. ఇలాంటి వారి మాటలు ముందుగా తియ్యగా ఉంటాయి. తియ్యగా ఉన్నాయని విన్నామా, గోవిందా!" అనుకున్నాడు మనస్సులో స్వరాజ్.

"చూడు నరహరి! నిన్ను చూస్తే జాలేస్తుంది. నేను అలాంటివాడిని కాదు. నాకింకా పెళ్ళి కూడా కాలేదు. ఆడవాళ్ళంటే ఆమడ దూరంలో వుంటాను. నాకు మందు అలవాటు కూడ లేదు. ఇదిగో ఈ పదిరూపాయలు తీసుకో. నన్ను వదిలిపెట్టు. నీకు పుణ్యం ఉంటుంది..." అంటూ జేబులోనుండి పది నోటునుతీసి నరహరి చేతిలో పెట్టాడు స్వరాజ్.

"వట్టి అమాయకపు జీవిలా ఉన్నాడు. రేపు పెళ్ళయితే ఎలా మసలుకుంటాడో, ఏమో!" అనుకుంటూ స్వరాజ్ ఇచ్చిన పది నోటును హుషారుగా తీసుకుని "థాంక్స్‌సార్!" అంటూ వెళ్ళిపోయాడు నరహరి.

"పీడా వదిలింది" అనుకుంటూ హోటల్ చేరాడు స్వరాజ్.

★ ★ ★ ★

రాత్రి పదకొండు దాటుతోంది. టక్‌టక్

● ● ●

'రండి మెయిన్ రోడ్డంతా చూపిస్తాను. చల్లగాలితో పాటు పిల్లగాలి కూడా తగులుతుంది'.

● ● ●

మంటూ తలుపు మీద చప్పుడు వినిపించగానే నిద్రపోతున్న వాడెల్లా లేచి, కళ్ళు నులుపుకుంటూ తలుపు తీసేడు స్వరాజ్.

తలుపు తియ్యగానే మల్లెపూల వాసన గుప్ మంటూ కొట్టింది. దానితో స్వరాజ్ తలెత్తి చూశాడు. ఎదురుగా మెరుపు తీగెలాంటి అమ్మాయి. ఆ అమ్మాయిని చూడగానే స్వరాజ్ కి గుండె లయ తప్పినట్టు అయింది.

"మీరెవరు! ఇంతరాత్రెందుకు వచ్చారు?" తడబడుతూ అడిగాడు స్వరాజ్.

"కనిపించడం లేదా? అమ్మాయిని. ఓ అమ్మాయి, ఓ అబ్బాయి దగ్గరకు రాత్రి ఎందుకు వస్తుంది. అనవసరంగా ఈ రాత్రిని వేస్ట్ చెయ్యొద్దు. కోరి వచ్చిన కాంతను కాదనవద్దు. పంచ మహాపాతకాలు చుట్టుకుంటాయి. నడవండి రూమ్‌లోకి..." అంటూ స్వరాజ్‌ని తప్పించుకుంటూ రూమ్‌లోకి అడుగు పెట్టిందామె.

స్వరాజ్ కి ఆమె యొక్క తెగింపేమీ అర్థం కాలేదు. ఈ సమయంలో ఎవరైనా చూస్తే? లేకపోతే ఏ పోలీసులో రైడింగ్‌కు వస్తే? తన కొంప మునుగు తుంది. ఆ తరువాత ఉద్యోగం వూడుతుంది. అంతే కాదు, తన పరువు, మర్యాద మొత్తం రాజమండ్రి గోదావరిలో కలసిపోతుంది.

ఈ అమ్మాయిని ఏదో విధంగా నచ్చచెప్పి రూమ్‌నుండి బయటకి పంపి వేస్తేనేకాని తనకు మనశ్శాంతి ఉండదు. ముందుగా ఈ అమ్మాయి ఎవరి కంట పడుకండా చూసుకోవాలి..." అనుకుంటూ రూమ్ బోల్ట్‌వేసి వెనుతిరిగేడు స్వరాజ్.

ఎదురుగా బెడ్‌మీద అచేతనంగా పైటతొలగిపోయి, ఇకమీదే ఆలస్యం రండి..." అంటూ ఆహ్వానిస్తున్నట్టు కనిపించాయి. ఆమె యొక్క వక్షజాలు. బెడ్ లైట్ కాంతిలో పాలరాతి శిల్పంలా నిగనిగలాడుతూ ఉంది ఆమె శరీరం.

● ● ●

**'తోడు కావాలా సార్! సంపెంగ పువ్వులాంటి పరువంతో రెపరెపలాడుతూ వుంది'.**

● ● ●

ఆ స్థితిలో ఆమెను చూసేసరికి మతిగతినట్టు అయింది స్వరాజ్ కి. పరుగెత్తి పారిపోవాలనుకున్నాడు. కాని అది జరగని పని. ఇప్పుడెలా? ఎంత దర్జాగా వచ్చింది రూమ్‌లోకి. ఎంతైనా ఆడవాళ్ళకే చెల్లు... అనుకుంటూ, ధైర్యం తెచ్చుకుని, 'చూడండి ఏమిటి మీ ఉద్దేశ్యం! మిమ్మల్ని రమ్మని ఎవరు పిలిచారు? మీకు సిగ్గులేదా? ఇలాంటి పనులు చేసే బదులు చావకూడదూ?" ఆవేశంగా అన్నాడు స్వరాజ్ ఆమె మొహంలోకి తీక్షణంగా చూస్తూ

"నా ఉద్దేశ్యం ఏమిటో మీకింకా అర్థం కాలేదా? మిమ్మల్ని వెతుక్కుంటూ రావడానికి గల కారణం మీకు తెలీదా? మిమ్మల్ని సంతృప్తి పరచి నా ఆకలి తీర్చుకోవడానికి. సిగ్గులేదన్నారు కదూ! సిగ్గనేది ఏనాడో వదిలేశాను. అసలు ఈ వృత్తిలో సిగ్గనేది పనికిరాదు. చావకూడదన్నారు కదూ! చావడం అంటే అంత తేలికయిన విషయమా? కోటివిద్యలు కూటి కొరకే అన్నట్టు జానెడు పొట్టకోసం పడుతున్న పాట్లు. కోరివచ్చిన కన్యను. ఎందుకు కాలదన్నుకుంటారు రండి. స్వర్గాన్ని చూపిస్తా. రేటు తక్కువే..." అంటూ బెడ్‌మీద నుండి లేచి వస్తూ స్వరాజ్‌ని వాటేసుకుందామె.

చలనం లేని మనిషిలా అయ్యిపోయాడతడు.

"బొత్తిగా ఆడగాలి సోకని మనిషిలా కనిపిస్తున్నారే!" అంటూ మెల్లగా బెడ్‌వైపుకు నడిపించింది స్వరాజ్‌ని.

బెడ్ మీద కూర్చోబెట్టి నుదుట మీద ముద్దుపెట్టుకుని అతడిని కవ్వించసాగింది.

స్వరాజ్ శరీరం కరెంట్ షాక్ తగిలినట్టు జివ్వుమంది. అతడిలోని కోరిక త్రాచుపాములా బుస కొట్టసాగింది. అంతే! అతడు మెరుపులా అమాంతం ఆమెను వాటేసుకుని, అందిన చోటెల్లా ముద్దుల వర్షం కురిపించి, ఆటుపైన పులిలా విజృంభించాడు.

అది మొదలు....

స్వరాజ్ ఎప్పుడు రాజమండ్రి వచ్చినా నరహరిని చూడకుండా ఉండలేదు. స్త్రీ పొందు పొందకుండా వుండలేదు.

★ ★ ★ ★

ఆరోజు స్వరాజ్ యధాప్రకారం ఓ నెలలో రాజమండ్రి కేంప్ కి వచ్చాడు. నరహరి ఎంతకూ కనిపించకపోయేసరికి విసుగొచ్చి నరహరి ఇంటికి బయలుదేరాడు స్వరాజ్.

ఇంటికి వెళ్ళగానే, 'నరహరి! అంటూ పిలిచిన స్వరాజ్ పిలుపుకి 'ఎవరూ? అంటూ ఆ ఇంట్లో నుండి వచ్చిన మెరుపు తీగెలాంటి అమ్మాయిని చూచి మూర్ఛపోబోయాడు స్వరాజ్. దానికి కారణం ఆ అమ్మాయి అందం. వెంటనే తమాయించుకున్న అతడు 'నాపేరు స్వరాజ్. నరహరి వచ్చిన వెంటనే నేను వచ్చినట్టు చెప్పండి' అంటూ వెనుతిరిగేడు స్వరాజ్. ఆమె అందాన్ని తనివి తీరా

## భార్యకోసం జిత్రేంద వేట

'జితేంద్రకు అర్జంటుగా భార్య కావాలని వెదుకుతున్నాడు. నిజజీవితంలోకి కాదండోయ్! అతని అసలు భార్య 'శోభ' బాగానే వుంది. తెలుగులో సూపర్ హిట్ అయిన 'సీతారామయ్యగారి మనవరాలు" హిందీ రిమేక్ లో అతని భార్యగా నటించే స్త్రీ కోసం వెదుకుతున్నారు. మీనా పాత్రను 'కాజోల్' నటిస్తోంది. నాగేశ్వరరావు పాత్రను జితేంద్ర వేస్తాడు.



చూస్తూ.

సమయం రాత్రి ఎనిమిది గంటలు కావస్తోంది. నరహరి జాడ ఏమీ కనిపించలేదు. అతడు లేక స్వరాజ్ కి ఏమీ తోచటంలేదు. మందు బాటిల్ ఓపెన్ వేసి ఓ పెగ్గు వేసుకున్నాడు. శరీరమంతా క్రమంగా వేడెక్కసాగింది. మనస్సులో ఆలోచనలు జోరీగల్లా ముసరసాగేయి.

'తను చూచిన అమ్మాయి నరహరికి ఏమవు తుందో! బహుశా కొత్త పిట్ట అయ్యి ఉండొచ్చు. లేక పోతే కాకపోవచ్చు. ఏం అయితే తనకెందుకు? అత డికి కావలసింది ఆనందం. నరహరికి కావలసింది డబ్బు-ఈ రాత్రికి అసలు నిద్ర పోకూడదు. తెల్లవా ర్లూ ఆనందపుటంచుల్ని రుచిచూడాలి.

బ్యూటిఫుల్ ఫిగర్. ఫెంటాస్టిక్ ప్రెక్చర్! అచ్చు బాపుబొమ్మలా వుంది. తనుఎంతో మంది ఆడవాళ్ళను చూశాడు. కాని ఇంత అందమైన అమ్మాయిని మాత్రం ఎప్పుడూ చూడలేదు. ఎక్క డా ఇంత అందమైన అమ్మాయి ఉన్నట్టు నరహరి ఎప్పుడూ అతడికి చెప్పనేలేదు. దొంగరాస్కెల్! నరహరి రావాలి. వాడిపని చెప్పాలి. రంభలాంటి అందమైన అమ్మాయిని ఇంట్లో పెట్టుకుని ఎప్పు డూ వడలిపోయిన వంకాయల్లాంటి అమ్మాయిల్ని తీసుకువస్తాడు'' అనుకుంటూ ఆలోచిస్తున్న స్వరా జ్ కి 'నమస్కారం సార్! ఎప్పుడు వచ్చారు?'' అంటూ వినిపించిన నరహరిమాటలకు, ''నేను వచ్చి చాలా సేపయింది. రాగానే మీ ఇంటికి వెళ్ళాను నీవు లేవని ఇంటి దగ్గర ఓ అమ్మాయి చెప్పింది. ఇంతకూ మీ ఇంటి దగ్గరున్న సీతాకోక చిలుక ఎవరు?'' అంటూ అడిగాడు స్వరాజ్ సిగరెట్ వెలిగించుకుంటూ.

''మాఇంటికి వెళ్ళారా? మాఇల్లు ఎలా తెలిసిం ది?'' ఆశ్చర్యపోతూ అడిగాడు నరహరి.

''నారూమ్ బోయ్ గంగాధరం చెప్పాడు. నీ వెంతకూ ఇక్కడకు రాకపోయేసరికి దగ్గరే కదాని మీ ఇంటికి వచ్చాను'' గుండెలనిండా పొగను పీలుస్తూ చెప్పాడు స్వరాజ్.

● ● ●

# తలుపు తియ్యగానే మల్లెపూల వాసన గుప్‌మంటూ కొట్టింది.

● ● ●

''మా ఇంటి దగ్గర మీరు చూచిన అమ్మాయి మా అమ్మాయే సార్! తల్లిలేని పిల్ల. అపురూపంగా పెంచి పెద్దచేశాను. ఈనెలలోనే పెళ్ళి. డబ్బు కోసం నానాపాట్లు పడుతున్నాను. వెయ్యి రూపా యలు అర్జెంటుగా కావాలి. అంత డబ్బు ఒక్కసారే నాకెలా వస్తుందో చెప్పండి. అందులోకి నాలాంటి వాళ్ళకు. అవతల పెళ్ళి దగ్గరకొస్తుంది. అందుకే డబ్బు గురించి తిరుగుతున్నాను'' బాధగా చెప్పాడు నరహరి.

''ఇంతకాలం నుండి అంత అందమైన అమ్మా యి నీకుందని ఎప్పుడు చెప్పలేదేమిటి, నరహరి. అమ్మాయి పెళ్ళా? వెరిగుడ్. వెయ్యి రూపాయలు అర్జెంట్ గా కావాలా? పెళ్ళి త్వరలోనేనా! అయితే ఒక పని చెయ్యి. నీవు వెయ్యి రూపాయలు తొందర గా ఎలాగు సంపాదించలేవు. కాబట్టి ఓ పది రోజులు మీ అమ్మాయిని నా దగ్గరకు పంపించు. రోజుకు వంద చొప్పున ఇస్తాను.

తనివి తీరా తృప్తిగా మొహం మొత్తే వరకు పది రోజులు అనుభవించాక వెయ్యి రూపాయలు మీ అమ్మాయి చేతిలో పెడతాను. సారీ, ఒడిలో పెడతాను. ఒ.కె. వెంటనే ఏర్పాట్లు చెయ్యి...'' ఇంకో పెగ్గు పుచ్చుకుంటూ చెప్పాడు స్వరాజ్.

''ఏమిటిసార్! మీరు మాట్లాడుతుంది. అది నాస్వంత కూతురు. నారక్తం పంచుకుపుట్టింది. అది అలాంటిది కాదు. మా అమ్మాయినిప్పు...'' కళ్ళల్లో సుడిగుండంలా తిరుగుతున్న కన్నీళ్ళతో చెప్పాడు నరహరి.

''నిప్పయితే చల్లారుస్తాను. నీ స్వంతకూతుర యితే మాత్రం? అందరూ రక్తం పంచుకుపుట్టిన వాళ్ళు కాదా? నీకు కావలసింది డబ్బు. అడ్వాన్స్ కావాలా? ఎంత కావాలో చెప్పు ఇస్తాను. స్వంత కూతురయితే ఒక్కటి, ఇతరులయితే మరొకటి నా? అలా అయితే ఎలా? అందరూ ఒక్కటే. ఇలా సెంటిమెంట్ పెట్టుకుంటే వ్యాపారంలో రాణిం చలేవు నరహరి. నీకు సిగ్గయితే నాకు చెప్పు. నేనే మీ అమ్మాయి దగ్గరకొచ్చి టాకిల్ చేస్తా...''

స్వరాజ్ మాటలు వినలేక రెండు చెవులు గట్టి గా మూసుకున్నాడు నరహరి.

''అతడి కళ్ళు తెరుచుకున్నాయి. ఇంతకాలం ఎంతో మంది అమ్మాయిల్ని మోసం చేసి వాళ్ళ జీవితాలను సర్వనాశనం చేశాడు.ఇప్పుడు తన కూతురు వరకు వచ్చింది. హే భగవాన్! ఇలాంటి బ్రతుకు బ్రతికినా చచ్చినా ఒక్కటే!'' తల బాదు కుంటూ స్వరాజ్ రూమ్ నుండి బయటకొచ్చి రైలు పట్టాలవైపు నడకసాగించాడు నరహరి.

''స్వంత కూతురయితే మాత్రం! అంతా డబ్బు మహత్యం! నరహరి వెంటనే వాళ్ళమ్మాయి ని తీసుకువచ్చేస్తాడు. తాను రెడీగా వుండాలి...'' అనుకుంటూ బుస కొడుతున్న కోరికతో నాగుపా ములా ఆరూమ్ లో అటూఇటూ పచార్లు చెయ్యసా గాడు స్వరాజ్.

●



## అతని కళ్ళముందే పెరిగాను

'యాల్గార్' చిత్రం షూటింగ్ లో 'సంజయ్ దత్, నగ్మా'లు ఎటు వంటి అరమరికలు లేకుండా బాగా దగ్గరగా కలిసిపోయారు. దాని గురించి వివరిస్తూ నగ్మా 'నేను సంజయ్ ని చిన్నప్పట్నుంచీ ఎరుగుదును. అతని కళ్ళముందే నేను పెద్దదాన్నయ్యాను. అందు వల్లనే అతనితో 'ముద్దు' సీనులో నటించేటప్పుడు 'కొంచెం' సిగ్గు పడ్డాను'' సిగ్గుగానే చెప్పింది.